రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## సాగు భూములకే రైతు భరోసా

**రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి నరసింహారావు**



రైతులతో పంట వివరాలు అడిగి తెలుసుకుంటున్న నరసింహ రావు

**కడ్తాల్,జనవరి 18, ప్రభాతవార్త :** రైతులు సాగు చేసిన భూములకే రైతు భరోసా పథకాన్ని వర్తింపజేయాలని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి బి. నరసింహరావు అన్నారు శనివారం కడ్తాల్ మండలం రావిచేడు గ్రామంలో ఆయన పర్యటించారు. రైతు భరోసా పథకానికి సంబంధించి వ్యవసాయ యోగ్యం కానీ భూముల పరిశీలనలో భాగంగా పర్యటించినట్లు తెలిపారు. వెంచర్లు, ప్లాట్లు చేసిన భూముల సర్వేను చేయిస్తున్నట్లు తెలిపారు. సాగుకు యోగ్యం కాని భూములను జాగ్రత్తగా గుర్తించాలని సూచించారు. వీరితో పాటు తహసీల్దార్ ముంతాజ్ బేగం, ఏడిఏ ఆదిలక్ష్మి, వ్యవసాయ అధికారిని శ్రీలత, ఏఈఓలు, పాల్గొన్నారు.

## గ్రామ సింహాలతో పరేషాన్



**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 18 :** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని విజయ్‌నగర్ కాలనీలో రోడ్లపై వీధి కుక్కలు నిత్యం సంచరిస్తూ ప్రజలకు భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. రద్దీగా ఉండే ప్రాంతాల్లో కుక్కలు గుంపులు గుంపులుగా పాఠశాలకు వెళ్లే విద్యార్థులను, మహిళలను, జనాలకు భయపెడుతున్నాయి. రాత్రి సమయాల్లో ఇళ్లలోంచి బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొందని, ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు పేర్కొన్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి విజయ్‌నగర్ కాలనీలో కుక్కల బెడదను నివారించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.



మొదల్లగూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## కెసిఆర్ పదేళ్ల పాలనలో అన్నీ అక్రమాలే

**అన్ని వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే శంకర్**

**నందిగామ జనవరి 18 ప్రభాతవార్త** గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో విద్యను, క్రీడలను నిర్వీర్యం చేసి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని, కాంగ్రెస్ ప్రజా పాలనలో నేరుగా ప్రభుత్వ అధికారులు ప్రజల ఇళ్ల వద్దకు రావడం గర్వపడాలని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలైన ఆహార భద్రతా కార్డు, రైతు భరోసా, ఇందిర ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు లాంటి సంక్షేమ పథకాల సర్వేలో భాగంగా అప్పరెడ్డి గూడ, వీర్లపల్లి, మజీద్ మామిడిపల్లిలో లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి మాట్లాడారు. అనంతరం మొదల్ల గూడలో మాట్లాడుతూ మాయల మరాటి, మోసకారి కెసిఆర్ కూతురు ఢిల్లీ లిక్కర్ స్కామ్స్ కేసులో, ఈ కార్ ఫార్ములా రేసులో తనయుడు రేపో మాపో జైలుకెళ్లన్నారని జోష్యం చెప్పారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్దే లక్ష్యంగా 6 గ్యారంటీ పథకాల అమలు కోసం సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. రేషన్ కార్డుల సర్వేల్లో వెళ్లిన ప్రతి ఇంట్లో మహిళలు ఆనందంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవిస్తున్నారని రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయదుందుభి మోగించేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, జిల్లెల్ల రామ్ రెడ్డి, కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, ఆగీర్ రవికుమార్, పసుల బుచ్చయ్య, కావలి కృష్ణ, జాలూరి రాజు, సీతారాం, ప్రభు, ఎం ప్రభాకర్, సత్యనారాయణ,మంకాల శ్రీశైలం, జినుగుంట్ల నవీన్ గౌడ్, చీకూర్తి సుదర్శన్, బుగ్గ శ్రవణ్, అన్వర్,ఆవుల శివ, బి జంగయ్య గౌడ్, సి,కృష్ణ గౌడ్, గడ్డం జంగయ్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మందకృష్ణను హత మారుస్తామనడం తగదు

**మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిపై చర్యలు తీసుకోండి**

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహ్మా**

**షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు**



ఎస్ఐ సుశీలకు ఫిర్యాదు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 18 :** ఎస్సీ వర్గీకరణ కోసం అహర్నిషలు పాటుపడుతూ నేడు లక్ష్యసాధన దిశగా సాగుతున్న సమయంలో ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగను కొట్టి చంపుతామంటూ ప్రకటనలు గుప్పిస్తున్న రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు పసుల రామ్మూర్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహ్మా మాదిగ డిమాండ్ చేశారు. షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో పసుల రామ్మూర్తిపై ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం ఫిర్యాదు చేశారు. మహిళా ఎస్ఐ సుశీలకు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నరసింహ్మా మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగను కొట్టి చంపుతామంటూ బహిరంగ ప్రకటన చేసిన వ్యవహారం పత్రికల్లో కూడా ప్రచురితమైదని, దీనిపై ప్రభుత్వం చట్టరీత్యా చర్యలు తీసుకొని మందకృష్ణ మాదిగ ప్రాణాలు కాపాడాలని కోరారు.

## మహిళా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

**మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమతాప్రకాష్**



నియామక పత్రం అందుకుంటున్న జ్యోతి భీంభరత్

**మహేశ్వరం, జనవరి 18, ప్రభాతవార్త :** మహిళా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా చేస్తానని మహేశ్వరం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సమతాప్రకాష్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికైన సందర్భంగా గాంధీభవన్‌లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు జ్యోతి భీంభరత్ ఆధ్వర్యంలో నియామక పత్రం అందుకోవడం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... నాపై నమ్మకంతో గొప్ప బాధ్యత ఇచ్చిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళా కాంగ్రెస్ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావు, నియోజకవర్గ ఇంచార్జీ కిచన్నగారి లక్ష్మారెడ్డి, దేప భాస్కర్‌రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, చల్లా నర్సింహ్మారెడ్డి, పారిజాత నర్సింహ్మారెడ్డి, తీగల అనితారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు మహిళా నాయకులకు నా శ్రేయోభిలాషులకు అందరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## పరిగి పట్టణంలో రోడ్డు భద్రత మాసోత్సవాలు

**-పరిగి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆకస్మిక తనిఖీ**

**పరిగి జనవరి 18 ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ పోలీస్ స్టేషన్ను శనివారం జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా ఎస్పీ నారాయణరెడ్డి స్ట్రాంగ్ రూములను, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తుగా కార్డన్ సెర్చ్ నిర్వహించాలన్నారు.. అనంతరం డిఎస్పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా విద్యార్థులతో కలిసి అమరవీరుల చౌరస్తా నుండి ర్యాలీ నిర్వహించారు.. రోడ్డుపై వెళ్లే వాహనాదారులకు రోడ్డు భద్రతపై పలు సూచనలు అందించి, అవగాహన కల్పించారు. పల్లవి జూనియర్ కళాశాల లో సమావేశం నిర్వహించి విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు

# వాల్టా చట్టానికి తూట్లు!

**అడ్డగోలుగా చెట్లపై గొడ్డలి వేట్లు**

**పర్యావరణం పాడవుతున్నా పట్టించుకోని వైనం**

**కఠిన చట్టాలున్నా అమలులో మీనమేషాలు**



కలపను లారీలోకి చేరుస్తున్న దృశ్యం (ఫైల్)

**నవాబుపేట జనవరి 18,ప్రభాతవార్త :** సహజసంపదను, పర్యావరణాన్ని రక్షించుకోవాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వాల్టా చట్టాన్ని రూపొంధించింది. వృక్ష సంపదకు, ఖనిజ సంపదకు, భూగర్భ జలాల పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ కోసం కఠినమైనా నిబంధనలతో ఈ చట్టాన్ని రూపొంధించినప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కావడంలేదు. ఉపరితల బావులు, బోరుబావులను మీసేవ ద్వార నమోదుచేసుకోవాలని. 2002 అనంతరం బావి తవ్వాలనుకున్న, బోరు బావి తవ్వించాలన్న సంబంధిత తహశీల్దార్ ద్వార అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని నిబంధనలు ఉన్నాయి. చెట్లను నరికివేయాలన్న విధిగా అనుమతి తీసుకోవాలి. కఠినమైన నిబంధనలు ఉన్నప్పటికీ బేఖాతరవుతున్నాయి.ఇప్పటికీ ప్రతిఏటా మండలంలో వందలాది వృక్షాలు నేలకు వరుగుతున్నాయి. ఖరీఫ్ పంటల కాలం ముగిసే నాటికి స్థానికేతరులైనా కలప వ్యాపారులు గ్రామాల్లోకి చేరుకుని కలప వ్యాపారాలు చేస్తూ ఇష్టారాజంగా కలప సంపదను కొల్లగొడుతున్నారు. ఈ వ్యాపారులకు స్థానికి కలప వ్యాపారస్తులతో కలిసి వృక్ష సంపదను అంతమొందిస్తున్నారు. వృక్షాలను పగటిపూట నరికి వేసి అర్ధరాత్రి లారీల ద్వార రవాణ చేయడం ప్రతిఏటా మండలంలో జరిగే తంతు. దాదాపుగా ఫిబ్రవరి మొదటి వారంలో కలప వ్యాపారులు గుట్టు చప్పుడుకాకుండ భేరాలు చేసుకుని సెలవు రోజులు, శుభదినాలు పండగరోజులు అదనుగా చెట్లను నరికివేయడం కలపను ఒకచోటుకు చేర్చి రాత్రిపూట లారీల ద్వార రవాణ చేస్తారు. ఈ విధానం ప్రతిఏటా జరగడం విడ్డూరం. బోరు బావుల విషయంలో నిబంధనలకు తిలోదకాలిచ్చి ఇష్టారాజ్యంగా అనుమ తులు లేకుండా బోరు బావులు తవ్వించడం దూరాన్ని పాటించలేదని తరచూ ఘర్షనలు పడటం కూడా రివాజే.విద్యుత్ సరఫరా కొరకు ఏర్పాటు చేస్తున్న విద్యుత్ లైన్లు రోడ్డుకు సమీపంగా ఇరువైపులా స్థంభాలు ఏర్పాటు చేయడం చెట్లకు శాపంగా మారింది. విద్యుత్‌తీగలకు అడ్డొస్తున్నాయని చెట్లను ఇష్టారాజ్యంగా నరికివేయడం కూడా ప్రతి ఏటా చోటుచేసుకుంటోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాధ్యతగా పెంచిన చెట్లను నిర్ధాక్షిణ్యంగా నరికి వేయడం సముచితం కాదని పలువురు అంటున్నారు. రోడ్డుకు కొంత దూరంగా విద్యుత్ స్థంభాలను ఏర్పాటు చేయించి ఉంటే చెట్లకు ముప్పు ఉండేది కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇకనుండైనా ఈ లాంటి పొరపాట్లు చేయకూడదని విద్యుత్ ప్రజల అవసరాన్ని తీర్చగలదుకానీ చెట్లు ప్రజల ప్రానాలనే కాపాడుతాయని వారు భావిస్తున్నారు. ప్రభుత్వ రంగ సంస్థనే వాల్టా చట్టాన్ని గౌరవించకుంగా చెట్లను నరికి వేయిస్తుందనే భావన ఇతరులకు కలుగుతోందని వారు అంటున్నారు.

**విధిగా అనుమతులు పొందాలి : తహశీల్దార్ జయరాం**

బావులు, బోరు బావులు తవ్వాలనుకున్న వారు, ప్రమాదకరంగా మారునా చెట్లను తొలగించాలనుకున్న వారు విధిగా నిబంధనలకు లోబడి అనుమతులు తీసుకోవాలి. బావులు, బోరుబావులు తవ్వాలనుకున్న వారు చలాన రుసుము చెల్లించి ధరఖాస్తు చేసుకోవాలి. కార్యాలయం ద్వార ధరఖాస్తులను సంబంధిత శాఖకు నివేదిస్తాం. వారి సాంకేతిక పర్యవేక్షణలో అనుమతులు లబిస్తాయి. ఇదే విధంగా ఇతరాత్ర వాటికి కూడా నిబంధనలను వర్తిస్తాయి. లేని పక్షంలో చట్టపరమైనా చర్యలు తప్పవు. చట్టాన్ని అతిక్రమిస్తే శిక్షార్హులవుతారు.

# ఇసుక,ఎర్రమట్టి రవాణా చేస్తున్న వారిపై కేసు

**జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి**



అక్రమ రవాణాకు వినియోగించిన వాహనాలను సీజ్ చేసిన టాస్క్‌ఫోర్సు పోలీసులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** అక్రమంగా ఇసుక, ఎర్రమట్టి రవాణా చేస్తున్న 8 మందిని అదుపులోకి తీసుకోని 3 ఇసుక ట్రాక్టర్లు, ఎర్రమట్టి తరలిస్తున్న 3 టిప్పర్‌లు, ఒక జేసీబీ, ఒక కార్, 4 సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకొని వారిపైన ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో కేసులు నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి తెలిపారు. వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధన్నారం గుట్ట నుండి ఎర్రమట్టిని తరలిస్తున్నా 5గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని 3 ఎర్రమట్టి లోడ్ చేసిన టిప్పర్ వాహనాలు, ఒక జేసీబీ, ఒక కార్, 4 సెల్ ఫోన్లు వారి నుండి స్వాధీనం చేసుకొని వారిపైన వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్పీతెలిపారు. తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ట్రాక్టర్, యాలల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2 ట్రాక్టర్‌లు అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకొని ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని వారిపైనా ఆయా పోలీస్ స్టేషన్స్ పరిధిలలో కేసు నమోదు చేయించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా లో రేషన్ బియ్యం, ఇసుక, ఎర్రమట్టి, మోరం అక్రమ రావణాలు చేసినా, చట్ట వ్య తిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కఠినమైన చర్యలు తీసుకో వడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో చట్టవ్యతిరేఖ, అసాంఘిక కార్యకలాపాలు పాల్పడిన, అక్రమంగా రావణాలు జరిపిన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారి ఆంజనేయులు 8712670022 ఫోన్ నెంబరుకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. ఈ దాడుల్లో పాల్గొన్న జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్, టాస్క్‌ఫోర్సు సిబ్బందిని ఎస్పీ అభినంధించారు.

# దర్గాకు రూ.50కోట్లు.. 50ఎకరాలు కేటాయించాం

**మాజీ హోంశాఖ మంత్రి, బీఆర్ఎస్ నేత మహమూద్ అలీ**



సమావేశంలో మాట్లాడుతున్న మహమూద్ అలీ

**కొత్తూర్, జనవరి 18, ప్రభాతవార్త :** జహంగీర్ పీర్ దర్గా పుణ్యక్షేత్రం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎంతో అమితమైన భక్తి ఉందని అందుకే ఈ ప్రాంత అభివృద్ధికి ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.50కోట్లతో పాటు 50ఎకరాలు అభివృద్ధి కోసం కేటాయించారని బీఆర్ఎస్ నేత, మాజీ హోం శాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కొత్తూర్ మండలం హజరత్ జహంగీర్ పీర్ దర్గాలో ఉర్సు ఉత్సవాల సందర్భంగా స్థానిక మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ నేతృత్వంలో ప్రత్యేక ప్రార్థనలు న్యాజ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి స్థానిక మండల బీఆర్ఎస్ నాయకులతో పాటు వక్ఫ్ బోర్డు మాజీ చైర్మెన్ మసీఉల్లా ఖాన్ తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రత్యేక ప్రత్యేక ప్రార్థనల అనంతరం స్థానిక మీడియాతో మాజీ హోంశాఖ మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ.... దర్గా అభివృద్ధి కోసం గత బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ల కాలంలో అభివృద్ధి కోసం ప్రణాళిక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా రూ. 50 కోట్లు కేటాయించడమే కాకుండా 50ఎకరాల భూమిని కూడా సిద్ధం చేసి అభివృద్ధి కోసం పాటుపడ్డామన్నారు.

**ఖబర్దార్ ఎమ్మెల్యే శంకర్....**

దర్గా అభివృద్ధి విషయంలో అవస్తవాలు మాట్లాడుతున్న షాద్‌నగర్ ఎమ్మె ల్యే వీర్లపల్లి శంకర్ ఖబర్దార్ అంటూ మాజీ చైర్మెన్ మసీఉల్లా ఖాన్ హెచ్చ రించారు. దర్గా అభివృద్ధి కోసం రూ.50కోట్లు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కేటాయిస్తే అందులో కనీసం లక్ష రూపాయలు దర్గా అభివృద్ధి కోసం తీసుకువచ్చారా అని ప్రశ్నించారు.దర్గాలు అభివృద్ధి ప్రణాళిక కోసం అప్పటి హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ నేతృత్వంలో ఇక్కడ శంకుస్థాపన కార్యక్రమాలు చేసిన విషయం మర్చిపోరా దని మసీఉల్లా ఖాన్ గుర్తు చేశారు. తమ ప్రభుత్వం విడుదల చేసిన రూ.50కోట్లు ట్రెజరీలో భద్రంగా ఉన్నాయని, దీనిని ఎమ్మెల్యే శంకర్ దమ్ముంటే ఖర్చు చేసి అభివృద్ధి చేసి చూపించాలని సవాల్ విసిరారు.

**అభివృద్ధి చేసింది మేమే**

జహంగీర్ పీఠర్ దర్గాను అభివృద్ధి చేసింది తామేనని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. విలేకర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ....దర్గాలు కనీస వసతులు కూడా కరువైన సమయంలో తాము అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్న సమయంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని గుర్తు చేశారు.

**చౌరస్తాలో చర్చిద్దాం రండి**

దర్గా అభివృద్ధిపై షాద్‌నగర్ చౌరస్తాలు చర్చిద్దాం రండి అంటూ ఎమ్మెల్యే శంకర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులకు బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ సవాల్ విసిరారు. ఈ మీడియా సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ వంకాయల నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు దేవేందర్‌యాదవ్, కె.ఎమ్మె సత్యనారాయణ, కె.శ్రీనివాస్ గౌడ్, మెండే కృష్ణ, రాంబాల నాయక్, తస్లీమ్ మిట్టునాయక్, అజయ్‌నాయక్, గోపాల్‌నాయక్, పెంటనోళ్ల యాదగిరి, గ్రామ కమిటీ అధ్యక్షుడు యాదగిరి, శ్రీరాంయాదవ్, నర్సింహ్మగౌడ్,జాహంగీర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



రైతులతో చర్చిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

## పోలేపల్లి రైతులతో కలెక్టర్ సమావేశం

**దుద్యాల్,జనవరి 18, ప్రభాతవార్త:** దుద్యాల మండలంలోని పోలేపల్లి గ్రామ రైతులతో మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ కోసం అసైన్డ్ భూములకు సంబంధించి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చర్చలు జరిపారు. ఫారమ్-సి నోటిఫికేషన్ 29 నవంబర్, 2024న 60 రోజుల పాటు అంటే 27-01-2025 వరకు సమ్మతి అవార్డు కోసం జారీ చేయబడిందన్నారు. పైన పేర్కొన్న వ్యవధిలో భూసేకరణలో ఏవైనా అభ్యంతరాలు తదితర అంశాలపై సమావేశంలో కూలంకుశంగా చర్చించారు. శనివారం మొత్తం 34 మంది రైతులు హాజరయ్యారు. దుద్యాల్ మండలం పోలేపల్లి గ్రామంలో మొత్తం 73.39 ఎకరాల భూమి ఉందని దీనిపై రైతులతో చర్చ నిర్వహించి రైతుల సమ్మతాన్ని పొందినట్లు కలెక్టర్ తెలిపారు. సమ్మతి అవార్డు పొందిన రైతులకు ఎకరానికి 20 లక్షలు, 150 గజాల ఇంటి స్థలములో ఇందిరమ్మ ఇల్లు, ఇంటికి ఒక ఉద్యోగం కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, టిజిఐసి జోనల్ మేనేజర్ శైలజ, అసిస్టెంట్ జోనల్ మేనేజర్ అజీమ సుల్తానా, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామ్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి ఇఇ శ్రీధర్ రెడ్డి, దుద్యాల తహసిల్దార్ కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై విస్తృత స్థాయిలో అవగాహన

**జిల్లా రవాణాశాఖ అధికారి వెంకట్‌రెడ్డి**



పోస్టర్ విడుదల చేస్తున్న రవాణాశాఖ అదికారులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని జిల్లా రవాణాశాఖ అధికారి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందులో భాగంగా జనవరి 1 నుంచి 31 తేదీ వరకు జరిగే మాసోత్సవాలలో భాగంగా వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, వాటిలో భాగంగా జిల్లావ్యాప్తంగా వాహన చోదకులకు రోడ్డు భద్రతా నియమాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. దేశంలో గత ఏడాది సగటున 5 లక్షల మంది రోడ్డు ప్రమాదాలకు గురి కాగా, అందులో 1.70 లక్షలమంది, రాష్ట్రంలో 6000 మంది ప్రమాదాల వలన చనిపోవడం జరిగిందని అన్నారు. రోడ్డు ప్రమాదాలు అరికట్టాలంటే వాహన చోదకులు, ప్రయాణికులు, ప్రజలు అందరూ రోడ్డు భద్రత పై అవగాహన పెంచుకుని పాటించడం వలన సదరు ప్రమాదాలని నివారించవచ్చని తెలిపారు. జిల్లాలో గల వివిధ పాఠశాలల్లో కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత, రోడ్డు నియమాలు, వాటి ఉల్లంఘన చర్యల పైన అవగాహన కల్పిస్తూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదని తెలిపారు. రోడ్డు భద్రతా మాస ఉత్సవాలలో భాగంగా జిల్లాలో పోస్టర్ విడుదల, కరపత్రాల పంపిణీ తో పాటు, బస్టాండ్, ఆటో స్టాండ్ ,రైల్వే స్టేషన్ ,పాఠశాలలు కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలలో ఎంవీఐ లు జోసఫ్, వీరేంద్ర నాయక్, ఎఎంవీఐ లు కిషోర్, శ్రీలక్ష్మి, వరుణ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ వెంకట్ యాదవ్, కానిస్టేబుల్స్ రాఘవేంద్ర, ప్రియాంక గౌడ్, లత, జాషువా, శ్రీ ం, తదితరులు పాల్గొన్నారు.

## సింగపూర్ వర్సిటీ అంతర్జాతీయ సెమినార్‌కు ఆహ్వానం

**అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డికి పిలుపు**

**అభినందించిన ప్రొఫెసర్ హరగోపాల్, ఎమ్మెల్యే శంకర్**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 18 :** ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డికి సింగపూర్‌లోని యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్సెస్‌లో సస్టైనబుల్ ఇండి యా భాగస్వామ్యంలో ఫిబ్రవరి మొదటివారంలో జరగనున్న అంతర్జా తీయ సదస్సులో ప్రెజెంటేషన్‌కు ఆహ్వానం అందినట్లు ఆయన శనివారం పేర్కొన్నా రు. అర్బన్ డెవలప్‌మెంట్ స్ట్రాటజీ క్లైమేట్ మిటిగేషన్ అనే అంశంపై రాసిన పరిశోధన పత్రాన్ని ప్రజెంట్ చేయబోతున్నట్లు తెలిపారు. ఈ కాన్ఫరెన్స్‌కు ప్రపంచంలోని వివిధ దేశాల నుండి వారి వారి పరిశోధనా పత్రాలను సమర్పి స్తారని రవీందర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ సామ రవీందర్ రెడ్డి మొగిలిగిద్ద, రంగధా ముల గ్రామస్థులు అభినందించారు.



అసిస్టెంట్ ప్రొఫెసర్ సామ రవీందర్ రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే శంకర్

## పారిశ్రామిక వాడకు భూమి ఇచ్చిన లగచర్ల మహిళా రైతు

**తహసిల్దార్‌కు అంగీకార పత్రం అందజేత**



తహసిల్దార్ కు అంగీకార పత్రం ఇస్తున్న మహిళా రైతు

**దుద్యాల్,జనవరి 18, ప్రభాతవార్త:** మండలంలోని లగచర్ల గ్రామానికి చెందిన ఈర్లపల్లి అంజిలమ్మ అనే మహిళా రైతు తన భూమిని పారిశ్రామిక వాడకు ఇవ్వడానికి ముందుకు వచ్చింది. అందుకు సంబంధించిన అంగీకార పత్రంను శనివారం తహసిల్దార్ కిషన్ కు ఇచ్చింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, లగచర్ల గ్రామానికి చెందిన 102 సర్వే నంబర్ లోని 22 గుంటల భూమి కలదు. పారిశ్రామిక వాడలో నా భూమి పోతుందని అధికారులు తెలిపారు. దీంతో స్వయాన నేనే అధికారుల దగ్గరికి వచ్చి అభివృద్ధి కొరకు నా భూమిని ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా ం అని అంగీకార పత్రం అందించింది. దీనిని తహసిల్దార్ స్వీకరించారు. మహిళా రైతు తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేర్గు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీశైలం గౌడ్, మాజీ సర్పంచ్ ఖాజ తదితరులు ఉన్నారు.


తాసిల్దార్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## సారూ.. నా ఓటు తీసేశారు..

**ఎమ్మెల్యే ఎదుట మొర పట్టుకున్న మొదల్లగూడెం మహిళ**

**నందిగామ జనవరి 18 ప్రభాతవార్త** సార్ ..నేనేం పాపం చేశాను.. మీకు ఓటేసిన పాపానికి నా ఓటు తీసేశారు. ఓటు లేకపోతే చచ్చిం దాన్ని అంటారు. ఇక నాకు దిక్కెవరు. నాకు ఓటు హక్కు కల్పించ మని నందిగామ మండలం మోదల్లగూడ గ్రామానికి చెందిన సక్కుబాయి షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను మొరపెట్టుకున్నారు. రేషన్ కార్డుల సర్వే నిమిత్తం అప్పరెడ్డి గూడ, వీర్లపల్లి, మొదల్లగూడ, మామిడిపల్లి గ్రామాలకు చెందిన రేషన్ కార్డు లేని నిరుపేదల ఇండ్లకు వెళ్లి స్వయంగా వారితో మాట్లాడారు. మా గూడెంలో రాక్షస పాలన సాగుతుందని, కాంగ్రెస్కు ఓటేసినందుకు లిస్టులో నుండి నా పేరు తొలగించారని సక్కుబాయి దీనవదనతో ఎమ్మెల్యేను ప్రాధేయపడింది. స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే నందిగామ తహసి ల్దార్ కు ఫోన్ చేసి ఫైర్ అయ్యారు. మొదల్ల గూ డలో సక్కుబాయి అనే బాధితురాలి ఓటు తొలగించారని, తక్షణమే విచారణ జరిపి ఆమెకు ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవా లని ఆదేశించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ఆమెకు ఓటు హక్కు కల్పించాలని లేనియెడల సీరియస్ యాక్షన్ ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు.

## వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే


వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

**నందిగామ జనవరి 18 ప్రభాత వార్త** నందిగామ మండలం మజీద్ మామిడిపల్లిలో చేకూర్తి సుదర్శన్ , వాలీబాల్ అసోసియేషన్ మజీద్ మామిడిపల్లి గ్రామ యువకుల ఆధ్వర్యంలో 5 వ రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను శనివారం షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది ఏళ్ల కాలంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ క్రీడలను, క్రీడా మైదానాలను నిర్వీర్యం చేసిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కార్లో క్రీడలకు పెద్దపీట వేసిందన్నారు. యువతపైనే దేశ భవితవ్యం ఆధారపడి ఉందని అందరూ ఏకతాటిపై ఉంటే విజయాలు మీ సొంతమవుతాయని ధైర్యం చెప్పారు. క్రీడల్లో గెలుపు ఓటమి సహజమని, ఓడినవారు బాధపడకుండ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని క్రీడాకారులకు సూచించారు. ఏ సమస్య వచ్చిన మీ ఎమ్మెల్యే శంకర్ మీ వెంటే ఉంటాడని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ యువ నాయకుడు జినుగుంట్ల నవీన్ గౌడ్, శ్రీనివాస్, సతీష్, సురేష్, గద్దం జంగయ్య క్రీడాకారులు,తదితరులు ఉన్నారు.

## ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

**సీజీఎం పాండ్యా నాయక్**



**శంషాబాద్, జనవరి 18.. ప్రభాత వార్త.** ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్తు అందించటానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ముందుకు వెళుతుందని టీజీ ఎస్పీడీసీఎల్ ఆర్ జోన్ సిజిఎం పాండ్యా నాయక్ తెలిపారు. శనివారం రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ పరిధిలోని షాపూర్ సెక్షన్ పరిధి లోగల నర్కూడ, జూకల్ ప్రాంతాలలో విద్యుత్ డిమాండ్ కనుగొనగా నూతన ఫీడర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సిజిఎం పాండ్యా నాయక్ మాట్లాడుతూ... విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించటానికి అధికారులు, సిబ్బంది బాధ్యతా యుతంగా పనిచేస్తున్నారన్నారు. రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ ఇ శ్రీరామ్మోహన్, డి ఈ రత్నాకర్ రావు, డి ఈ (కన్స్ట్రక్షన్) చంద్రశేఖర్, డి ఈ (ప్రొటెక్షన్) భాస్కర్ రావు, ఏ డి ఈ రమేష్, అసిస్టెంట్ ఇంజనీర్లు షేక్ బాషా, సురేష్ రెడ్డి లు పాల్గొన్నారు

## ఇస్తేమా ఏర్పాట్లకు సహకరించిన అధికారులకు సన్మానం



**శంకర్‌పల్లి, జనవరి 18, ప్రభాతవార్త:** శంకర్ పల్లిలో నిర్వహించిన ఇస్తేమా కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లకు సహకరించిన అధికారులను మైనార్టీ సోదరులు శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సురేందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ బాలకృష్ణారెడ్డిలను శాలువాలు, పూలమాలలతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎజాస్, శంకరపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎండి జిలాని పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు సమీ ఖురేషి, ఆరిఫ్ పెద్దలు పాల్గొన్నారు.

## నేడు సంగెం సబ్ స్టేషన్ లో విద్యుత్ అంతరాయం

**కేశంపేట జనవరి 18 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని సంగెం, సబ్ స్టేషన్ పరిధిలో ,సంగెం, పుట్టొని గూడా గ్రామాలలో ఉదయం 10:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి చేస్తున్నట్లు ఏయి ఈశ్వర్ తెలిపారు. ఈ విషయాన్ని వినియోగదారులు గ్రహించి సహకరించాలని విద్యుత్ వినియోగదారులను కోరారు.

## ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 18 :** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని ఎంపీ శేషయ్యనగర్‌లోని కమ్యూనిటీ హాలహ లో కమ్మసేవా సమితి అధ్యక్షుడు పాతూరి వెంకట్‌రావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కమ్మసేవా సమితి నాయకులు పినపాక ప్రభాకర్, గూదె వసంత్ రావు, బండారుపల్లి నాగేశ్వర రావు, జొన్నలగడ్డ శ్రీను, నాతూరి సత్యనారాయణ, మలినేని శ్రీను, గూదె మస్తాన్, నువ్వుల నాగేశ్వర్ రావు, మక్కపాటి మల్లేశ్వర రావు, ఆలపాటి పూర్ణ, నాదెండ్ల బ్రహ్మ, మన్నె విజయ్ కుమార్, గుత్తా కోటేశ్వర రావు, ఎర్రగుంట్ల శ్రీనివాస రావు, ఈదర సత్యనారాయణ, రఘురామ్, కె.సత్యనారాయణ, కొత్త ప్రభాకర్, ఆలూరి శ్రీను పాల్గొన్నారు.


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

## మైసిగండి మైసమ్మ ఆలయ అభివృద్ధికి రూ.5 కోట్లు

**కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి**

**కడ్తాల్, జనవరి18, ప్రభాతవార్త :** కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో వెలసిన మైసమ్మ ఆలయ అభివృద్ధి కోసం టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ద్వారా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో రూ. 5 కోట్లు మంజూరు చేస్తూ కల్వకుర్తి ఎమ్మెల్యే కాశి రెడ్డి నారాయణరెడ్డి ప్రొసీడింగ్ ను ఆలయ కార్య నిర్వహణ అధికారి స్నేహలత, ట్రస్ట్ చైర్మన్ శిరోలీ పంతు నాయక్‌కు అందజేశారు. శనివారం ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా మైసిగండి ఆలయంలో ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సన్మానం చేసి తీర్థ ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కోసం గతంలో ట్రస్టీ ఆధ్వర్యంలో ఎన్నో వినతులు అందజేశారు. దీంతో ఎమ్మెల్యే అయిదు కోట్లు మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట టిపిసిసి సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, తహసీల్దార్ జ్యోతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసింహ, మాజీ జెడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాసరెడ్డి, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, నరేష్ నాయక్, భాస్కర్, అద్దాల రాములు గౌడ్, బిక్య నాయక్, బిచ్చ నాయక్, అశోక్, శేఖర్ గౌడ్, నాయకులు, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాదం మహా పుణ్యకార్యం


అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన చెన్నకిషన్ రెడ్డి, గంప వెంకటేష్ గుప్తా, దశరథ్ నాయక్

**కడ్తాల్ జనవరి 18, ప్రభాత వార్త :** లైన్స్ క్లబ్ మల్టిపుల్ లోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మిల్స్ అండ్ వీల్స్ కార్యక్రమాన్ని కడ్తాల్ బస్టాండ్ ఆవరణలో లయన్ సభ్యులు గంప శ్రీను గారి మాతృమూర్తి గంప వీరమని వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన శిబిరాన్ని క్లబ్ ఎల్సి ఎఫ్ ఏరియా లీడర్ జి. చెన్న కిషన్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్ సింగల్ విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్, లయన్ సభ్యులు గంప శ్రీను లతో కలిసి ప్రారంభించారు. అన్న ప్రసాదం మహాదానమని అన్నారు. మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమానికి సహకరిస్తున్న క్లబ్ సభ్యులకు వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో 350 మందికి అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేసినట్లు లైన్స్ క్లబ్ పి ఆర్ ఓ పాష తెలిపారు. ఈ కార్యక్రమంతో మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్, మాజీ సర్పంచ్ గుడురు లక్ష్మీనరసింహారెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు జోగు వీరయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయఖ్ అలీ, లైన్ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, పిఆర్ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెద్దపీట

**విజేతలకు బహుమతులు అందజేసిన టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్**


విజేతలకు నగదు బహుమతి అందజేస్తున్న టిపిసిసి సభ్యులు శ్రీనివాస్‌గౌడ్

**కడ్తాల్ జనవరి 18, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసిందని టీపీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో నిర్వహించిన మైసిగండి ప్రీమియర్ లీగ్ (ఎం పి ఎల్) విజేతలకు శ్రీనివాస్ గౌడ్ మొదటి బహుమతిని అందించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు పెద్దపీట వేసి దేశంలో నే తెలంగాణ అత్యుత్తమ క్రీడాకారులను తీర్చిదిద్దాలని ప్రపంచం తో పోటీపడే విధంగా తెలంగాణ క్రీడాకారులకు చేయూత నిస్తున్నారని అన్నారు. ఫోర్త్ సిటీ లో అవుట్ డోర్, ఇండోర్ స్టేడియాలకు రూపకల్పన చేస్తుస్తున్నారని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మొదటి విజేతలకు (మైసిగండి 11 స్టార్ టీమ్) ను శ్రీనివాస్ గౌడ్ ద్వారా రూ.30116 ల నగదు బహుమతి అందించగా, రెండో బహుమతి (ఆశిద్) చౌహాన్ విజేతలకు మాజీ వార్డు సభ్యులు రాందాస్ నాయక్ రూ .16116 ల నగదు బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో హీరా సింగ్ నాయక్, మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్, రెడ్డి నాయక్, తులసిరామ్ నాయక్, రాజేష్, బిక్కు, అమర్ సింగ్, శివకుమార్, సాయి, సుధీర్, సుమన్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## వెయ్యి గొంతులు లక్ష డప్పుల ప్రదర్శనను విజయవంతం చేద్దాం

**పోతుగంటి కృష్ణ మాదిగ ఎంఆర్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి**



**తలకొండపల్లి జనవరి 18:ప్రభాతవార్త ;** తలకొండపల్లి మండలం మాదాయి పల్లి గ్రామంలో తుడుం శ్రీను మాదిగ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పోతుగంటి కృష్ణ మాది ఎంఆర్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి హాజరైనారు వారు మాట్లాడు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ వెంటనే చేయాలనే డిమాండ్ తో గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన జరగబోతుంది. ఈ యొక్క మహా ప్రదర్శనను విజయవంతం చేయడంలో భాగంగా ఈనెల 28న రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో వెయ్యి గొంతులు లక్ష డప్పుల జిల్లా సన్నాహా మహా ప్రదర్శన జరుగుతుంది ఈయొక్క ప్రదర్శనకు మహాజన నేత గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారు ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు. కావున మాదిగలు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు డప్పుతో కదలి రావాలని వెయ్యి గొంతులు లక్ష డప్పుల జిల్లా సన్నాహ ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు తదుపరి మాదాయి పల్లి ఎంఆర్పీఎస్ నూతనంగా గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

### ఫిబ్రవరిలో రెండవ ఎడిషన్

అంతర్జాతీయ దేవాలయాల సదస్సు మరియు ఎక్స్‌పో దాని ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న రెండవ ఎడిషన్‌తో మహోన్నతంగా తిగిరి వస్తోంది. 2023 లో దాని ప్రారంభ అధ్యాయం యొక్క అద్భుతమైన విజయం విస్తృత ప్రశంసలను సంపాదించిన నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరియు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మద్దతు కూడా లభించింది. ఫిబ్రవరి 17నుంచి 19 వరకు ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో ఇది జరుగనుంది.


మేడ్చల్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నేతలు

## మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి

**మేడ్చల్, జనవరి 18, ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని మేడ్చల్‌లో ఆయన అభిమానులు నిర్వహించారు. ఈసందర్భంగా మేడ్చల్ పట్టణంలో ఆయన విగ్రహానికి టిడిపి పార్టీ కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వాసు, శేఖర్ చౌదరి, సుధాకర్, భాస్కర్, రాంబాబు, మౌలానా, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, శ్రీపాల్ గౌడ్, రాజేష్, సురేష్. ఆయా పార్టీల నాయకులు నర్సింహరెడ్డి, శేఖర్ గౌడ్, మధుకర్ యాదవ్, వెంకటేష్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులను కలిసిన మేడ్చల్ బిజెపి నాయకులు


మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డిని సన్మానిస్తున్న మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు శైలజ


ఎసిపి శ్రీనివాస్‌రెడ్డిని సన్మానించిన మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు శైలజ, పార్టీ నాయకులు

**మేడ్చల్, జనవరి 18, ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపల్ బిజెపి నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన శైలజ హరినాథ్ పార్టీ నాయకులతో కలిసి మేడ్చల్‌లోని అధికారులను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, మేడ్చల్ తహసీల్దార్ శైలజ, మేడ్చల్ ఎసిపి శ్రీనివాస్‌రెడ్డి, సీఐ సత్యనారాయణలను శాలువాతో సత్కరించారు. అధికారులు వివిధ సమస్యలపై స్పందించాలని బిజెపి ఆధ్వర్యంలో చేసే ప్రజా కార్యక్రమాలకు సహకరించాలని ఈ సందర్భంగా ఆమె అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పాతూరి ప్రభాకర్ రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ బిజెపి ప్రధాన కార్యదర్శి లవంగ శ్రీకాంత్, మేడ్చల్ మున్సిపల్ బీజెవైఎం అధ్యక్షుడు కానుకంటి వంశీ విజయ్, బీజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగం అర్జున్, నాయకులు సర్వేశ్వర్ రెడ్డి, అవినాష్ చారీ, బొజ్జ వంశీరెడ్డి, వెంకటేష్, వేలూరి సంతోష్ గుప్త, జకట బాబు దాస్, పురుషోత్తం. పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**తలకొండపల్లి జనవరి 18:ప్రభాతవార్త ;** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు వారి ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. లయన్ పసుల లక్ష్మారెడ్డి తో కలిసి ఎమ్మెల్యే రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గస్థాయిలో లైన్స్ క్లబ్ చేసే సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని అన్నారు. స్వచ్ఛంద సంస్థలకే లైన్స్ క్లబ్ ఆమనగల్లు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షలు ప్రభాకర్రెడ్డి ,శ్రీనివాస్రెడ్డి ,మోహన్రెడ్డి ,రెండురెడ్డి భగవన్రెడ్డి ,మాజీ ఎంపీపీ రఘురాములు ,రామేష్యాదవ్ ,గణేష్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ పసుల లక్ష్మారెడ్డి, జిల్లా చైర్మన్ ఎం అంజయ్య, ఓంకారము, సభ్యులు వెంకటరెడ్డి, లక్ష్మీనారాయణ, రక్తదాత పి అంజిరెడ్డి, టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, పండగ అంజయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, భగవాన్ రెడ్డి, మోహన్ రెడ్డి, బాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, యాట నరసింహ, జహంగీర్ అలీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ నాయక్, ఎంపిటిసి రమేష్, శ్రీశైలం, రఘుపతి, శివకుమార్, మహేష్, రామస్వామి, క్లబ్ పిఆర్ఓ పాషా పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కౌన్సిలర్ కృష్ణవేణి



**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 18) :** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధఙలోని 5వ వార్డు సోలీపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డును శనివారం కౌన్సిలర్ కృష్ణవేణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు లక్షల రూపాయల నిధులతో గ్రామంలోని సంజీవ ఇంటి నుంచి కావలి అమృత ఇంటి వరకు సీసీ రోడ్డు వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, మాజీ వార్డు సభ్యుడు సింగపాగ లక్ష్మయ్య, అనిల్ కుమార్, కృష్ణయ్య, శ్రీకాంత్, గ్రామస్థులు, పాల్గొన్నారు.

## అర్హులకే తెల్ల రేషన్‌కార్డులు అందించాలి

**బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మఠం ఋషికేష్**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 18) :** నెలకు లక్ష రూపాయల ఆదాయం, సొంత ఇల్లు, ఆర్థికంగా బలమైన వారు తెల్ల రేషన్‌కార్డుకు అనర్హులని, ఆర్థికంగా వెనకబడిన ప్రజలకు మాత్రమే తెల్లరేషన్ కార్డులు అందించాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు మఠం ఋషికేష్ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండు లక్షల రూపాయల వార్షిక ఆదాయాన్ని మించకుండా ఉన్నవారే తెల్ల రేషన్‌కార్డుకు అర్హులు అని, రేషన్‌కార్డులు మంజూరు చేసే ముందు అధికారులు పరిశీలించి అర్హులను ఎంపిక చేయాలని ఆయన పేర్కొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**తలకొండపల్లి జనవరి 18:ప్రభాతవార్త ;** తలకొండపల్లి మండలం మాదాయపల్లి గ్రామానికి చెందిన తుడుం బాలమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న. తలకొండ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డో కురి ప్రభాకర్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ 3,000/ రూపాయలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయిల్ శ్రీనివాస్ గౌడ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తుడుం కిరణ్ మాదిగ, తుడుం సుల్తాన్, ముదిగొండ ఎల్లయ్య, దశరథం, తుడుం భాస్కర్, తుడుం రాజు, తుడుం శ్రీను, తుడుం శ్రీశైలం, ముదిగొండ అశోక్, ముదిగొండ ప్రశాంత్, కద్దాల గణేష్, పాల్గొన్నారు.



## జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయండి

**షాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** సిపిఐ చేవెళ్ల నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశాన్ని ఈ నెల 28న నిర్వహించడం జరుగుతుందని, సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మేధావులు, విద్యార్థి నాయకులు హాజరై విజయవంతం చేయాలని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ షాబాద్ మండల కౌన్సిల్ సమావేశాన్ని శనివారం షాబాద్ మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్ లో నక్కల జంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ ఈ నెల 28న చేవెళ్ల మండల కేంద్రంలోని కేజిఆర్ ఫంక్షన్ హాల్లో చేవెళ్ల నియోజకవర్గం జనరల్ బాడీ సమావేశం ఉంటుందన్నారు. ఈ సమావేశానికి రాసిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని, జనరల్ బాడీ సమావేశానికి చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల, షాబాద్, మొయినాబాద్, శంకర్ పల్లి, నవాబ్ పేట మండలాల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ అందరి రైతులందరికీ రుణమాఫీ చేయకుండా కేవలం 25 లక్షల మందికి రుణమాఫీ చేసి చేతులు దులుపుకుందన్నారు బ్యాంకుల్లో రెండు లక్షల పైన ఉన్న రైతులందరికీ రెండు లక్షల చొప్పున వారి వారి అకౌంట్లో ప్రభుత్వం జమ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జంగయ్య కోరారు అంతేకాకుండా రంగారెడ్డి జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కే రామస్వామి మండల కార్యదర్శి నక్కలు జంగయ్య మండల నాయకులు రాములు, శ్రీశైలం, నారాయణ, రుక్కయ్య, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## షాబాద్ లో కంటి వైద్య శిబిరం



**షాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** షాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన భవన్ లో వెల్స్పన్ ఫౌండేషన్, ఎల్.వీ ప్రసాద్ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో శనివారం కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వెల్స్పన్ ఫౌండేషన్ జీఎం సురేఖ మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. వైద్య శిబిరంలో 120 మంది పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారని, అవసరమైన వారికి కంటి అద్దాలను అందజేయడంతోపాటు శస్త్ర చికిత్స చేయిస్తామన్నారు. సరైన పోషక ఆహారం తీసోవడం ద్వారా కంటి సమస్యలను దూరం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో 20 మందికి ఆపరేషన్ కోసం 26 మందికి కంటి అద్దాల కొరకు వైద్యులు సూచించారు. కార్యక్రమంలో ఎల్.వీ ప్రసాద్ కంటి హాస్పిటల్ నెట్వర్క్ కోఆర్డినేటర్ సురేందర్ రెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, మేనేజర్ పవన్ కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతుల పట్ల బీఆర్ఎస్ ది కపట ప్రేమ

**కాంగ్రెస్ చేవెళ్ల ఇంచార్జి పామెన భీమ్ భరత్**



**షాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** బి ఆర్ ఎస్ రైతుల పట్ల కపట ప్రేమను ప్రదర్శిస్తుందని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జి పామెన భీమ్ భరత్ అన్నారు. షాబాద్ మండల కేంద్రంలో టిఆర్ఎస్ రైతు దీక్ష చేపట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండిస్తూ శనివారం మండల కేంద్రంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. మిగులు బడ్జెట్గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పుల పాలు చేశాడన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 13 నెలలు కావస్తుందని మహిళలకు ఉచిత బస్సు రూ.500 కే వంట గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 60వేల ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. వరంగల్ డిక్లరేషన్ లో కాంగ్రెస్ అధినాయకత్వం రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు గతంలో కేసీఆర్ గుర్తులకు రోడ్లకు రైతుబంధు వేశారని కాంగ్రెస్ ప్రభుత్వం బడా బాబులకు కాకుండా నిజమైన రైతులకు పెట్టుబడి సాయం అందిస్తుందన్నారు. ఇప్పటివరకు చేవెళ్ల నియోజకవర్గంలో రూ.8కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ ఏఎంసీ చైర్మన్ సురేందర్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్, డిసిసి ప్రధాన కార్యదర్శి భార్గవ్ రామ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మంగలి చెన్నయ్య, పామెన నర్సింలు, ఎఎంసి డైరెక్టర్ అక్తర్ బాషా, నాయకులు రామ్ రెడ్డి, చల్లా మాధవరెడ్డి, వెంకట్ రెడ్డి, పెంటారెడ్డి, అశ్వక్ అలీ, చెన్నయ్య, అశోక్, మల్లేష్, రమేష్, అస్మత్ పాషా, సురేందర్, రవీందర్, నర్సింలు, బందయ్య, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల అభివృద్ధికి 'చింతల' ఎనలేని కృషి

**రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రఘునాథ్ యాదవ్**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 18) :** యాదవుల అభ్యున్నతికి, వారి శ్రేయస్సుకు నిరంతరం కృసి చేస్తూ యాదవులను ఏకతాటిపైకి తెచ్చే విధంగా చింతల రవీందర్ యాదవ్ ఎనలేని కృషి చేస్తున్నారని అఖిల భారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రఘునాథ్ యాదవ్ అన్నారు. ఈనెల 13న జైపూర్‌లో జరిగిన యాదవ మహాసభ జాతీయ కార్యవర్గ సమా వేశంలో యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా చింతల రవీందర్ యాదవ్‌ను ఎన్నుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. శనివారం రఘునాథ్ యాదవ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీందర్ యాదవ్‌ని ఆయన స్వగృహంలో కలుసుకొని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.


**PUBLIC NOTICE**

The General Public are hereby informed that my client Sri. Varkala Lingam. S/o.Varkala Narayana, Aged about 64 years, Occ: Business, R/o.H.No.1-54, Kachavani Singaram (v), Ghatkesar Mandal, M.M.District (Aadhar No.8274 0391 0413) was in the custody of all the original documents relating to his Open Land In Sy.No.6/A/6, admeasuring 600 Sq.yards. or 501.6 Gts.. situated at MUTHVELLYGUDA Village, Kachavani Singaram Gram Panchayath. Ghatkesar Mandal, now Medchal-Malkajgiri District, but the Registered Agreement of Sale-cum-General Power of Attorney with Possession vide document bearing No. 2384/2008 Dated 30-05-2008 which stands on the name of my client (containing Cloth Bag) has been lost/misplaced by him near Uppal Depot while he was going to near Uppal Depot from his house to get Xerox Copy of the said original Registered AGPA on 19-01-2025 and to that effect my client also taking necessary legal steps to that effect.

If any person or person(s) who came across the custody of the said Original Registered Agreement of Sale-cum-General Power of Attorney with Possession vide document bearing No. 2384/2008 Dated 30-05-2008 pertains to the said Open Land shall be pleased to hand-over to the undersigned or to my client.

Sd/-(P.Amarender Reddy)
(Paladugu Suraj Reddy)
Advocates
# 1-28/1. Chowdergude Village.
Ghatkesar Mandal, M.M.District
Ph.No.98480 98153/6302440096

## రైతుభరోసా కార్యక్రమంలో తహసీల్దార్

**మొయినాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:**

రైతుభరోసా కార్యాక్రమంలో భాగంగా మొయినాబాద్ మండల తహసీల్దార్ గౌతమ్ కుమార్, మండలంలోని చిన్నమంగళారం గ్రామంలో నేరుగా రైతులతో వ్యవసాయ సాగు భూముల గూర్చి నేరుగా రైతుల వద్ద వివరాలను సేకరిస్తు మాట్లాడారు, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా కార్యాక్రమంలో భాగంగా శనివారం మండల తహసీల్దార్ గౌతమ్ కుమార్, రెవెన్యూ సిబ్బంది, అగ్రికల్చర్ అధికారులతో కలిసి మండలంలోని కుత్బుద్ధీన్‌గూడ, చిన్నమంగళారం, కనకమామిడి గ్రామాల్లో పర్యటించి, వ్యవసాయ సాగు భూముల సర్వేనిర్వహించారు, ఈ సందర్భంగా చిన్నమంగళారం గ్రామంలో గ్రామ రైతులతో పంచాయితీ కార్యాలయంలో రైతులతో మాట్లాడారు, రైతులు అందోళన చెందొద్దని వ్యవసాయ భూములను సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా అందుతుందని, ఎవరేవరో చెప్పిన మాటలు విని రైతులు దిగులుచెందోద్దన్నారు, కేవలం సర్వే, గతంలో వ్యవసాయ భూములుగా ఉండి, ప్రస్తుతం వాటి రూపాంతరం మారిన ప్రస్తుత పరిస్దితిని తెలుసుకొనేందుకే సర్వేనిర్వహిస్తున్నట్లు రైతులకు తెలిపారు, అనంతరం, కనకమామిడి గ్రామంలో ఫీల్డ్ పై కి వెల్లి, వ్యవసాయ భూములు లే అవుట్లు, వెంచర్‌లు, ఫామ్‌హౌస్‌లుగా, రోడ్లు, గా అభివృద్ధి కాబడిన భూముల ను రైతు భరోసా నుండి తోలగించబడుతుందని, సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా వస్తుందన్నారు, ఈ కార్యాక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి అనురాధరెడ్డి, ఆర్‌ఐలు సుజీత్‌రెడ్డి, రోజా, ఎఈవోలు కుమార్, సునీల్ తధితరులు పాల్గోన్నారు,

## సొంత ఖర్చులతో పైప్‌లైన్ ఏర్పాటు



పైప్‌లైన్ ఏర్పాటు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 18,(ప్రభాతవార్త):**

జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామంలోని ఓ కాలనీకి వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పైప్‌లైన్ ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన సయ్యద్ హాసన్, శ్రీనివాస్, లింగంగౌడ్‌లు పైప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు పెర్కొన్నారు. ఇదివరకు ఉన్న పైప్‌లైన్ పూర్తిగా ధ్వసం అవ్వడం వల్లన నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండ చూడాల్సి న భాద్యత అందరిపై ఉందని అన్నారు.

## క్రీడల వల్ల ఐకమత్యం పెంపొందుతుంది

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 18,(ప్రభాతవార్త):**

క్రీడల వల్లన క్రీడాకారులలో ఐఖ్యమత్యం పెంపొందుతుందని ఎస్ఐ విజయ్ అన్నారు. శనివారం చింతకుంట తాండ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గ్రామీణ స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. యువత సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు సాదించాలని అన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తవివ్వకుండ ప్రశాంతమైన వాతవరణంలో ఉండాలని అన్నారు. అనంతరం విజేతలుగా నిలిచిన సభావత్ రాగ్యానాయక్ ఎస్ ఆర్ హెచ్ టీంకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే రన్నర్‌గా నిలిచిన జరుపుల రవినాయక్ ఆర్సిబి టీంకు ట్రోఫి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ హరినాయక్, గోవిందు నాయక్, చందర్‌నాయక్, లాలూ, రామ్‌చరన్, వినోద్‌కుమార్, రాహుల్, గబ్రునాయక్, శ్రీకాంత్, నిలేష్, కిషన్, మాన్య, ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

## రూ.2కే కిలో బియ్యం ఎన్టీఆర్ ఘనతే

**– టీడీపీ పార్టీ మంచాల మండల అధ్యక్షులు యార మహేందర్**

**ఇబ్రహీంపట్నం, జనవరి 18, ప్రభాతవార్త:**

రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి పేదల కడుపు నింపిన మహానేత ఎన్టీఆర్ అని మంచాల మండల టిడిపి పార్టీ అధ్యక్షులు యార మహేందర్ అన్నారు. శనివారం ఎన్టీఆర్ వర్ధంతి పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యార మహేందర్ మాట్లాడుతూ.. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని అనుసరించి సంక్షేమమే లక్ష్యంగా ఎన్టీఆర్ పాలన సాగిందన్నారు. రూ.2 కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మండల వ్యవస్థ తీసుకవచ్చి నిరుపేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలబడ్డారని గుర్తుచేశారు. ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనమని, నవరసాలకు అలంకారమని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వంగాల కృష్ణ, కొంగర వెంకట్ రెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ చింతకింది చక్రపాణి, నాయకులు పగడాల ఆనంద్, పొలమోని మల్లేష్, శంకర్, శ్రీరామ్, హనుమంతు, పర్వతాలు, యాదయ్య, అజీమ్ తదితరులున్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**– జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య**

**ఇబ్రహీంపట్నం, జనవరి 18, ప్రభాతవార్త:**

సంగారెడ్డి పట్టణంలో ఈ నెల 25 నుంచి 28 వరకు జరిగే సిపిఎం పార్టీ 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం సిపిఎం పార్టీ కార్యాలయంలో శనివారం రాష్ట్ర మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈసందర్భంగా పగడాల యాదయ్య మాట్లాడుతూ... సీపీఎం పార్టీ 4వ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి పట్టణంలో ఈ నెల 25 నుంచి 28 వరకు 4రోజుల పాటు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలలో ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ చేసిన పోరాటాలను, సాధించిన విజయాలను చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయవలసిన పోరాటాలకు రూపకల్పన చేయనుందని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయలేదని.. ప్రజాస్వామిక హక్కులపై నిర్బంధాలు కొనసాగిస్తే గత బిఆర్ఎస్‌పార్టీకి పట్టినగతే కాంగ్రెస్‌కు పడుతుందని హెచ్చరించారు. రైతులు, మహిళలు, కార్మికులు, విద్యార్థి, యువజనులు సామాజిక తరగతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి వాటి పరిష్కార మార్గాలను, ప్రత్యామ్నాయ విధానాలను మహాసభల ద్వారా ప్రజల ముందు ఉంచుతామని వివరించారు. మహాసభలకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, బీవీ రాఘవులు, విజయరాఘవన్‌తో పాటు పార్టీ రాష్ట్రకార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్యఅతిథులుగా పాల్గొని 25న జరిగే బహిరంగసభలో ప్రసంగిస్తారని చెప్పారు. రంగారెడ్డిజిల్లానుండి కూడా ప్రజలు అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో సీపీఎం ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి బుగ్గరాములు, మున్సిపల్ కార్యదర్శి చింతపట్ల ఎల్లేష్, ముసిలయ్య, చెన్నామోని శంకర్, మండల విజయ్, జంగిలి ప్రభుదాసు, బోడ యాదగిరి, ఎర్పుల వీరేష్, చెన్నామోని రాఘవేందర్, సయ్యద్ రజాక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## రైతుభరోసా పథకంపై క్షేత్రస్థాయిలో పరిశీలన

**కొడంగల్, జనవరి 18ప్రభాతవార్త**

ప్రభుత్వం అమలు చేయనున్న రైతుభరోసా పథకంపై అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలిన చేపట్టారు. శనివారం మండల పరిధిలోని చిట్లపల్లి గ్రామంలో రైతు భరోసా పథకం అమలు కొరకు వ్యవసాయేతర భూములను పరిశీలించారు. ప్లాట్‌లు, వ్యవసాయ యోగ్యంలో లేకుండా వెంచర్‌లు చేసిన భూములు, ఇళ్ళ స్థలాలు తదితర భూములను గుర్తించారు. అనంతరం రుద్రారం గ్రామంలో వ్యవసాయ యోగ్యం కాని భూముల నిర్ధారణపై రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు పర్యటించారు. ఇల్లు కాలనీలుగా మారి అన్నిరకాలభూములు రియల్ ఎస్టేట్, లేఅవుట్, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలు, గోదాములు, మైనింగ్ వినియోగిస్తున్నభూములు, ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండిన సాగుకు అనువుగా లేని భూములను గుర్తించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అనిత, ఏఎస్ఓ రాజేందర్‌రెడ్డి, ఆర్ఐ రాఘవేందర్, ఏఈఓలు శ్రీపతిరెడ్డి, ఇసాక్ హెరాల్డ్, జూనియర్ అసిస్టెంట్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్లీ క్రికెట్‌లో పోలీసులదే పై చేయి

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**తలకొండపల్లి జనవరి 18:ప్రభాతవార్త** జన్మదినోత్సవం సందర్భంగా జర్నలిస్టులు, పోలీసులు, కాంగ్రెస్ పార్టీ నేతలు క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి. ఫ్రెండ్లీ పోలీస్లో భాగంగా శనివారం తలకొండపల్లి లో మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకుర్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నీ పోటీలలో తలకొండపల్లి పోలీస్ అధికారులు ప్రథమ స్థానంలో నిలిచి విజయ కేతనం ఎగరవేశారు. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన క్రికెట్ టోర్నీకి ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరై టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన క్రికెట్ పోటీలలో తలకొండపల్లి జర్నలిస్టులు, పోలీస్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నేతల మధ్య క్రికెట్ టోర్నీ ప్రారంభించగా ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీస్ జట్టు చివరకు కప్పును కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడలతో ఒకరిపై ఒకరికి స్నేహభావం పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలోజర్నలిస్టులు శంకర్, విష్ణు, చంద్రకుమార్ ,తిరుపతి ,వెంకటరెడ్డి, గణేష్ ,శ్రీను మహేష్ , శేఖర్, వీరేష్ ,విజయ్, రాజు ,బాలరాజు ,శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి, జయం ఆగ్రో ఎండి ఇస్మాయిల్, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, నాయకులు మోహన్ రెడ్డి, భగవాన్ రెడ్డి, రేణు రెడ్డి, రవీందర్ యాదవ్, అజీమ్, చుక్కాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజలింగం, రంగారెడ్డి, కుమార్ యాదవ్, సురేష్, రాజశేఖర్, పవన్ వాల్మీకి, రమేష్ యాదవ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




## క్రీడా సామాగ్రి విరాళంగా అందజేత

**తలకొండపల్లి జనవరి 18:ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థిని విద్యార్థుల ఆటల పోటీల నిర్వహణ కోసం చుక్కాపూర్ గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి ఎస్ఎన్ కార్ డెకర్స్ యాజమాని ఏమిరెడ్డి. వెంకటేశ్వర రెడ్డి జనవరి 26న రిపబ్లిక్ డే వేడుకలను దృష్టిలో పెట్టుకొని వివిధ ఆటల పోటీల కోసం క్రీడ సామాగ్రిని చుక్కాపూర్ ఉన్నత పాఠశాలకు విరాళంగా అందించడం అభినందనీయమని తలకొండపల్లి ఇన్చార్జి ఎంఈఓ చంప్ల నాయక్ అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కోసం పూర్వ విద్యార్థి ఎస్ఎన్ కార్ డెక్కర్ వెంకటేశ్వర్ రెడ్డి 2 వాలీ బాల్స్, నెట్టు, 10 సిప్పింగ్స్, క్యారం బోర్డ్, 10 షటిల్స్, 10 రింగు బాల్స్, మరికొన్ని క్రీడా సామాగ్రిని స్థానిక ఎంఈఓ చంప్లా నాయక్ చేతుల మీదుగా హెచ్ఎం రామనాథంకు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణయ్య, సహనాజీ సుల్తానా, కవిత, భారతి, కొండల్ రెడ్డి, శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ జక్కు శ్రీనివాస్ రెడ్డి, ఎంఆర్ఎఫ్ షోరూమ్ యజమాని ఏమిరెడ్డి రంగారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏరువ రాజలింగం, రిపోర్టర్ చంద్రకుమార్, వీరేశలింగం, ఏమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాగుల. కుమార్ యాదవ్, జయం గ్రోటెక్ ఎండి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజసేవకు తనవంతు కృషిచేస్తా

**లయన్స్‌క్లబ్ అధ్యక్షులు రొంపల్లి సంతోష్**

**పెద్దేముల్, జనవరి 18, ప్రభాతవార్త:** సమాజసేవకు తనవంతు కృషిచేస్తానని తాండూరు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు రొంపల్లి సంతోష్‌కుమార్ అన్నారు. శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని శ్రీవాణి విద్యామందిర్ పాఠశాలకు బెంచిలు, తాండూరు మండలం బెల్కటూర్ గ్రామానికి చెందిన ఎర్రనోళ్ళ నర్సమ్మకు కుట్టుమిషన్ అందజేశారు. ఈ సందర్భంగా రొంపల్లి సంతోష్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తాను సంపాదించిన కొంతనైన సమాజసేవకు ఉపయోగిస్తే అందులో కలిగే తృప్తి మరేందులోలేదని అన్నారు. సమాజసేవే పరమావదిగా తనవంతు కృషిచేస్తానని అన్నారు. మునుముందు కూడా తన సేవలను కొనసాగిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, సోము, అసద్ అలీ, గౌరిశంకర్, మహేష్, గురు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

**ఘట్‌కేసర్, జనవరి 18, ప్రభాతవార్త:** ఘణాపూర్‌లో అనారోగ్యంతో మృతిచెందిన గౌడ సంఘం సభ్యుడు వేముల దయానంద్‌గౌడ్ కుటుంబానికి ఆర్థికసాయం చేశారు. గౌడ సంఘం సభ్యుడు దయానంద్‌గౌడ్ ఈనెల 12న మృతిచెందగా గౌడ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నాయకులు మృతుని కుటుంబాని న్ని పరామర్శించి గౌడ సంఘం నుంచి రూ.5,000లు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు వేముల లక్ష్మయ్యగౌడ్, నాయకులు వేముల భాస్కర్‌గౌడ్, వేముల రంగయ్యగౌడ్, వేముల విక్రమ్‌గౌడ్, వేముల పరమేశ్‌గౌడ్, వేముల పరమేశ్ గౌడ్, వేముల శ్రీనివాస్‌గౌడ్, వేముల ప్రవీణ్‌గౌడ్, వేముల హరీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వాగుమీదుగా మైసమ్మగుట్టకు మెరుగైనదారి

**ఘట్‌కేసర్, జనవరి 18, ప్రభాతవార్త:** ఎరుమల్లెవాగు మీదుగా గట్టుమైసమ్మ దేవస్థానంకు చేరుకోవడానికి మట్టి పోసి దారిని పునరుద్దరించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ తెలిపారు. ఆదివారం అమ్మవారి జాతర జరుగనుండటంతో భక్తులు ఆలయానికి వెళ్లడానికి అంబేద్కర్‌నగర్ నుంచి వాగు వద్ద పైపు వేసి మట్టిని పోసి రోడ్డును చదును చేసి మెరుగు పరిచనట్లు తెలిపారు. గతంలో వాగు ద్వారా వాహనాలు వెళ్లలేని పరిస్థితిలో ప్రజలు ఇబ్బందులు పడుతుండగా వాగు మీద మట్టితో లెవెల్ చేసి ఇరువైపులా కర్రలు కట్టి వాహనదారులు, పాదచారులకు వీలుగా ఏర్పాటు చేశామని తెలిపారు. మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిళ్ల ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాదాకృష్ణ, మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, నాయకులు రొడ్డ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరానికి చిన్నజియర్‌స్వామి ఆశీస్సులు

**ఆమనగల్లు, జనవరి18, ప్రభాతవార్త:** వందేమాతరం ఫౌండేషన్, శృతిలయ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో వచ్చే వేసవి కాలంలో సంయుక్తంగా నిర్వహించతలపెట్టిన నృత్య శిక్షణ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజియర్‌స్వామి ఆశీస్సులు అందజేశారు. వేసవిశిక్షణ శిబిరానికి సంబంధించిన కరపత్రాలను శనివారం ముచ్చింతలలో చిన్నజియర్‌స్వామి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా శృతిలయ కల్చరల్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు దార్ల చిత్తరంజన్ మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరం నిర్వహిణ తీరును చిన్నజియర్‌స్వామికి వివరించామని, దీంతో స్వామిజీ ప్రత్యేకంగా ఈకార్యక్రమాన్ని అభినందించారని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే 8 జిల్లాలో 30 ప్రాంతాల్లో వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు దార్ల చిత్తరంజన్ తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా వందేమాతరం, శృతిలయ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసి కళాత్మక నృత్యాన్ని నేర్పిస్తున్నట్లు చిత్తరంజన్ అన్నారు. కాగా పోస్టర్ ఆవిష్కరణలో అకాడమీ జనరల్ సెక్రటరీ వనం విజయ్‌కుమార్, జోనల్ ఇంచార్జ్ శ్రీరామ్, జంగయ్య, రాజేశ్, ఆదిత్య తదితరులు ఉన్నారు.



ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కమ్మసేవా సమితి సభ్యులు, షాద్‌నగర్‌లో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు



## ఎన్టీఆర్ పేరే ప్రభంజనం.. మాజీ ఎంపీపీ

**షాద్‌నగర్, జనవరి 18. ప్రభాతవార్త :** సినిమాలు, రాజకీయాల్లో ఎన్టీఆర్ ప్రభంజనం సృష్టించారని ఫరూఖ్‌నగర్ మండల మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. షాద్‌నగర్ పట్టణ చౌరస్తాలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని, తెలుగువాళ్లను గతంలో మద్రాసీలు అనేవారని, వాళ్లందరికీ తెలుగు వారమని గర్వంగా చెప్పుకునేలా ఎన్టీఆర్ చేశారని అన్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న కోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రంతో మాట్లాడుతున్నారని అన్నారు. ఎన్టీఆర్ పేరు కేవలం మూడు అక్షరాలు కాదని అదొక ప్రభంజనం అని అన్నారు. సినీరంగంలో అన్ని రకాల సినిమాలు తీసి ఆయన మార్క్ చూపించారని, రాజకీయాల్లో కూడా ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బూర్గుల వెంకటయ్య గౌడ్, గంధం ఆనంద్, భాస్కర్ గౌడ్, మేడిగ శ్రీను, కందూరి అంజయ్య గౌడ్, శ్రీను, పట్నం బాల్‌రాజ్, భాస్కర్ రెడ్డి, భూపతిరెడ్డి, నరేందర్ రెడ్డి, దాసరి అనంతయ్య, గంటల శంకరయ్య, బక్కని కృష్ణయ్య, శ్రీను, ఎంసీ రాజు, ఎర్రోళ్ల రామకృష్ణ, బక్కని హరికృష్ణ, రంగంపల్లి వీరేష్ గౌడ్, బక్కని చిన్న నరసింహులు, బక్కని నరేష్, బాలానగర్ అశోక్ గౌడ్, కడుముల యాదగిరి, మొహమ్మద్, సత్యనారాయణ, శివకుమార్ యాదవ్, చిన్నోళ్ల నర్సింలు, రంగంపల్లి చంద్రయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**మూడు కార్లు ధ్వంసం**

**కందుకూరు, జనవరి 18, ప్రభాతవార్త:** డ్రైవర్ నిర్లక్ష్యం, అజాగ్రత్త వలన ఎదురుగా వస్తున్న వాహనాన్ని డీకొట్టడమే కాకుండా అదేవేగంతో వెల్లి ముందు వెలుతున్న వాహనాన్ని డీకొట్టగా ఈ ప్రమాదంలో ఒకవ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన కందుకూరు పోలీస్‌స్టేషన్ పరిదిలో జరిగింది. శనివారం జరిగిన ఈ సంఘటన వివరాలు పోలీసుల కథనం ప్రకారం ఈ విదంగా ఉన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా చంద్రయన్‌పల్లి గ్రామానికి చెందిన కసిరెడ్డి విశాంత్‌రెడ్డి (33) శనివారం ఉదయం తన అల్టో కారు టిఎస్ 07-హెచ్‌యన్-6890 నెంబరు గల కారులో స్వగ్రామం నుండి హైద్రాబాద్ వెలుతుండగా మండల పరిదలోని హైద్రాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి గూడూరు గేటు సమీపంలోకి రాగానే హైద్రాబాద్ నుండి కడ్తాలవైపు వెలు తున్న ఐ 20 కారు, టిఎస్ 07 ఇక్యూ 2197 నెంబరు గలది డ్రైవర్ నిర్లక్ష్యం, అజాగ్రత్త అతివేగంగా వచ్చి కసిరెడ్డి విశాంత్ రెడ్డి ప్రయా నిస్తున్న అల్టో కారును బలంగా డీకొట్టడంతో పాటు ముందు వెలుతున్న ఇన్నోవాక్రిస్టా ఎపి 27 బిఎస్ 3545 నెంబరుగల కారును డీకొట్టాడు, ఈ ప్రమాదంలో అల్టో కారులో ప్రయానిస్తున్న విశాంత్‌రెడ్డి కుడికాలు, కుడివైపుఉండే పక్క టెముకలు విరిగిపోయినట్లు ఇతను ప్రయానిస్తున్న అల్టోకారు పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలిపారు. ప్రమాద సంఘటన సమా చారం అందుకున్న కందుకూరు పోలీసులు హుటాహుటీన సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రున్ని హైద్రాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు. బాదితుని సోదరుడు విజ్ఞాన్‌రెడ్డి పిర్యాదుమేరకు పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బడి బయటి పిల్లలు బడికి పంపండి.

**దుద్యాల్, జనవరి 18, ప్రభాతవార్త:** మండలంలోని చెట్టుపల్లి తండాలో శనివారం బడి బయటి పిల్లల సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో గ్రామంలో ఇద్దరు బడి బయటి పిల్లలు సరిత, నిహారిక లను గుర్తించారు. వారిని బడికి పంపాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దిలీప్ కుమార్, సిఆర్పి రాందాస్ తల్లిదండ్రులను కోరారు.

## రైతు భరోసా అమలుకోసం గోల్కొండ టెక్స్టైల్స్ భూములను పరిశీలించిన అధికారులు



**పూడూరు, జనవరి 18, ప్రభాతవార్త :** రైతు భరోసా అమలుకోసం మండల అధికారులు శనివారం పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ గోల్కొండ టెక్స్టైల్స్ కంపెనీని సందర్శించిభూములను పరిశీలించారు. వ్యవసాయేతర భూముల పరిశీలనలో భాగంగా టెక్స్టైల్స్ కంపెనీపరిధిలో ఉన్న భూముల వివరాలు, అందులో నాలా కింద వర్తించే భూముల వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దారు భరత్‌కుమార్, పరిగి ఎడిఎ లక్ష్మీ, మండల వ్యవసాయ అధికారి తులసీరాం తదితరులు పాల్గొన్నారు.

## యువ దంపతుల ఆత్మహత్య

**వికారాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** ఇరువురు ఇష్టపడే పెళ్లి చేసుకున్నారు. ప్రేమ పెళ్లి అయినప్పటికీ ఇంట్లో వారిని ఒప్పించి..మెప్పించి వివాహం చేసుకున్నారు. వారి దాంపత్య జీవితం 5 ఏండ్ల పాటు ఎంతో అన్యోన్యంగా సాగింది. వారికి ఓ కుమారుడు సైతం పుట్టాడు. ఇంతలో విధికి కన్ను కుట్టిందో ఏమో..వారి బలవన్మరణానికి కారణమైంది. వికారాబాద్ జిల్లా కేంద్రంలో యువ దంపతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన అందరి హృదయాలను కలిచి వేసింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్తగడికి చెందిన శ్రీకాంత్‌రెడ్డి (29) శంకర్‌పల్లి మండలం మహారాజ్ పేటకు చెందిన మేన మామ కూతురు అఖిలరెడ్డి (24)ని ప్రేమించి ఐదేండ్ల కింద పెండ్లి చేసుకున్నాడు. వీరికి మూడేండ్ల కొడుకు ఆరుత్‌రెడ్డి ఉన్నాడు. శ్రీకాంత్ రెడ్డి ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలో ఉద్యోగం చేస్తుండగా, నెల రోజుల నుంచి వీరు వికారాబాద్ పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో ఓ ఇంటిలో అద్దెకు ఉంటున్నారు. శుక్రవారం సాయంత్రం వీరి కొడుకు ఆరుత్‌రెడ్డి ఆరోగ్యం బాగా లేకపోవడంతో, శ్రీకాంత్ తండ్రి గోవర్ధన్‌రెడ్డి ఆసుపత్రికి తీసుకువెళ్లాడు. ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చేలోపు శ్రీకాంత్‌రెడ్డి, అఖిలరెడ్డి ఇంట్లో ఉన్న ఫ్యాన్‌కు ఉరేసుకొని మృతి చెందారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ భీమ్‌కుమార్ తెలిపారు.



మాట్లాడుతున్న బిత్తిరి సత్తి

## పండుగల సాయన్నను ఆదర్శంగా తీసుకోవాలి : బిత్తిరి సత్తి

**కొందరు జనవరి 18. ప్రభాతవార్త :** బడుగు బలహీనవర్గాల, అభివృద్ధి కోసం పోరాటం చేసిన పాలమూరు వీరుడు పండుగల సాయన్న ను ముదిరాజులంతా ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని బిత్తిరి సత్తి, అలియాసు కావలి రవికుమార్ కోరారు. మండల కేంద్రంలో పండుగల సాయన్న ముదిరాజ్ ప్రీమియర్ లీగ్.1 క్రికెట్ పోటీలను శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముదిరాజులు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, మరో పక్క ప్రజా వీరుడు పండుగల సాయన్నను ఆదర్శంగా తీసుకొని రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. ముదిరాజుల ముద్దుబిడ్డ క్రీడలు నిర్వహించటం గర్వించదగ్గ విషయం అన్నారు. కొందూరులో ప్రారం భమైన పండుగల సాయన్న మెమోరియల్ పోటీలు తెలంగాణ అంతట నిర్వహించేలా ముదిరాజ్ యువకులు ప్రచారం చేయాలని ఆయన కోరారు. ఆయన ప్రజల అర్ధ్వానాల మధ్య క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. చదువుతోపాటు క్రీడల్లో పాల్గొనాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు కావాలి యాదయ్య, సున్నాల శ్రీనివాస్, కారుకొండ యాదగిరి, గండేటి వేణుగోపాల్, కొమరబండ శ్రీశైలం, జగ్గమ్మల గోపాల్, కావలి వెంకటయ్య, కావాలి దశరథ్, శరత్ కుమార్, బసవమోని శివశంకర్, పెర్మల్ల చంద్రశేఖర్, శేరిగూడెం యాదగిరి, ముత్తామొల్ల యాదగిరి, తోపాటు మాజీ వైస్‌ఎంపీపీ రాజేష్ పటేల్, మాజీసర్పంచ్ బండమీది పెంటయ్య పాల్గొన్నారు.

## మిత్రమా....మళ్లీ ఎప్పుడు కనబడతావు

**కుల్కచర్ల, జనవరి 18, ప్రభాతవార్త:**

మిత్రమా మళ్లీ ఎప్పుడు కనబడతావు అంటూ 1994-95 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు కన్నీళ్లు పెట్టుకున్నారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంకుచెందిన డొల్లి మాధవి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం అర్ధరాత్రి 11.30 సమయంలో తుదిశ్వాస విడిచారు. ప్రస్తుతం మృతురాలి కుటుంబ సభ్యులు మహబూబ్‌నగర్‌పట్టణంలో నివాసం ఉంటున్నారు. విషయం తెలుసు కున్న పూర్వవిద్యార్థులు మహబూబ్నగర్ చేరుకొని ఆమె పార్థివదేహానికి నివాళుల ర్పించి ఆమె కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం వారివంతు సహాయంగా అంత్యక్రియల నిమిత్తం 5వేల రూపాయలు సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, తమ కళ్లముందు సంతోషంగా తిరిగిన స్నేహితురాలు నేడు లేదనేవిషయం జీర్ణించుకోలేక కన్నీళ్లు పెట్టుకు న్నారు. పేదరికంలో ఉన్న ఆమె కుటుంబాన్ని ఆదుకునేందుకు మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వారి కుమారులకు భరోసా కల్పించారు. అనంతరం అక్కడికి చేరుకున్న పీఎన్ పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు గణపురం రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ, పిల్లల చదువుపై ఆటంకం కలగకుండా ఉన్నత చదువులు చదివేందుకు సహకారం అందిస్తానని ఆమె కుటుంబసభ్యులకు ప్రగాఢ సా నుభూతి తెలియజేశారు. ఈకార్యక్రమంలో మోడల్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చంద్రప్రకాష్, అల్లం శ్రీనివాస్ , పగిడాల నరసింహులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**వికారాబాద్ జిల్లా డిఇఓ రేణుకాదేవి**

**పూడూరు, జనవరి 18, ప్రభాతవార్త :** పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాలను అందించాలని వికారాబాద్ జిల్లా విద్యాధికారిణి రేణుకాదేవి ఆదేశించారు. శనివారం పూడూరు మండలం పరిధిలోని కండ్లపల్లి, మీర్జాపూర్ గ్రామాల ప్రాథమిక పాఠశాలలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రణాళికాబద్ధంగా విద్యను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయా పాఠశాలల్లో రికార్డులను పరిశీలించిన అనంతరం మధ్యాహ్న భోజనం సరఫరాపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపికకు గ్రామ సభలు, వార్డుసభలు

**ఈ నెల 21నుంచి 24వ తేదీ వరకు నిర్వాహణ .. ఎంపిడిఓ మమతాబాయి**

**శామీర్‌పేట, జనవరి 18, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కోసం లబ్దిదారుల ఎంపికకు గ్రామసభలు, వార్డు సభలు ఈ నెల 21వ తేదీ నుంచి 24వరకు నిర్వహిస్తున్నట్లు శామీర్‌పేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి మమతాబాయి పేర్కొన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ చేపడుతున్న సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఈ నాలుగు పథకాలపై ఈ నెల 21నుంచి 24వ తేదీ వరకు శామీర్‌పేట మండలంలోని 7గ్రామపంచాయతీల్లో గ్రామసభలు, అదే విధంగ శామీర్‌పేట, బాబగూడ, బొమ్మరాసిపేట్ గ్రామాల్లో వార్డు సభలు నిర్వహించటం జరుగుతుందని, దీనిలో లబ్దిదారుల ఎంపికపై చర్చించనున్నట్లు ఈ సభలను విజయవంతం చేయాలని ఎంపిడిఓ కోరారు. ఈ నెల 21న అలియాబాద్‌లో గ్రామపంచాయతీ గ్రామసభ ఉదయం 8గంటలకు, ఉదయం 10గంటలకు బొమ్మరాసిపేట్ గ్రామపంచాయతీ గ్రామసభ, మధ్యాహ్నం 2గంటలకు బాబగూడలో వార్డు సభ జరుగుతుందన్నారు. 22న ఉదయం 10గంటలకు పొన్నాల్, లాల్‌గడిమలక్‌పేట్ గ్రామపంచాయతీల గ్రామసభలు జరుగనున్నట్లు, 23న ఉదయం 9గంటలకు యాడారం, 10గంటలకు తుర్కపల్లి, మధ్యాహ్నం 2గంటలకు మురహరిపల్లి గ్రామపంచాయతీల వద్ద గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 24న ఉదయం 10గంటలకు శామీర్‌పేటలో వార్డు సభ, మజీద్‌పూర్‌లో గ్రామపంచాయతీ గ్రామసభ జరుగుతుందని సంక్షేమ పథకాల అమలు కోసం లబ్దిదారుల ఎంపికకు చర్చలు జరుగనున్నట్లు తెలిపారు. దీనిలో సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీల కార్యదర్శులు, వార్డు అధికారులు పాల్గొంటారని గ్రామాల ప్రజలు పాల్గొనాలని ఆమె సూచించారు.

## ఎన్టీఆర్ ఆశయాలు చిరస్మరణీయం

**ఆమనగల్లు, జనవరి18, ప్రభాతవార్త:** టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తెలుగు రాష్ట్ర అభివృద్ధి చేసిన సేవలు, చేపట్టిన సంస్కరణలు చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయాయని టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ ప్రతినిధి, కల్వకుర్తి పార్టీ కన్వీనర్ అందేకర్ యాదిలాల్ అన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విశ్వవ్యాప్త కీర్తిని గడించిందని, బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల హృదయాల్లో చిరకాలం గుర్తుండిపోయాయని కొనియాడారు. కల్వకుర్తి ప్రాంత తెలుగుతమ్ముళ్ళతో కలిసి శనివారం పలు ప్రాంతాల్లో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా నగరంలోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో జరిగిన రక్తదాన శిబిరంలో పాల్గొని టీడీపీ జాతీయ, రాష్ట్ర నాయకులు నర్సిరెడ్డి, బక్కని నర్సింహ్మా సమక్షంలో రక్తదానం చేశారు. అలాగే టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నట్లు యాదిలాల్ తెలిపారు. అనేక మార్లు రక్తదానం చేయడం పట్ల లోకేశ్ ప్రత్యేకంగా యాదిలాల్‌ను అభినందించారని, దాంతోపాటు నారా భువనేశ్వరి చేతుల మీదుగా రక్తదానం ప్రశంస పత్రం అందుకున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు కండె సత్యం, గాజుల పద్మనాభం, పంచాక్షరి తదితరులు ఉన్నారు.

## 27న ఘట్‌కేసర్‌కు మంద కృష్ణ రాక

**ఘట్‌కేసర్, జనవరి 18, ప్రభాతవార్త:** ఈనెల 27న ఘట్‌కేసర్‌కు ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ విచ్చేయనున్నారని ఎంఆర్‌పిఎస్ నాయకులు తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అంబేద్కర్‌నగర్‌లోని ఎస్ఎం పంక్షన్‌హాలులో శనివారం జరిగిన సమావేశంలో పలువురు నాయకులు పాల్గొని మాట్లాడారు. ఫిబ్రవరి 7న తలపెట్టిన చారిత్రాత్మక సాంస్కృతిక కార్యక్రమం లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఈనెల 27న ఘట్‌కేసర్‌లో మేడ్చల్ జిల్లా సన్నాహాక డప్పుల ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. మంద కృష్ణ కార్యక్రమానికి విచ్చేయనున్నారని ప్రతి నియోజకవర్గ, మండల కేంద్రాల నుంచి 100 మంది డప్పు కళాకారులను సమీకరించాలని